విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించండి

● సమీక్షా సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశం

మల్కాజిగిరి, నవంబర్ 2: విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెరుగైన విద్యుత్ సరఫరా కోసం కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలన్నారు. వేలాడుతున్న తీగలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేసి అన్ని కాలనీలకు త్రీఫేస్ విద్యుత్ సరఫరాను కొనసాగించాలని అన్నారు. అన్ని డివిజన్లలో సర్వే చేయించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఈలు అన్వర్ పాషా, సుబ్బారెడ్డి, ఏడీఈలు శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, రామాచారి, ఏఈ లక్ష్మి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, నాయకులు కరమ్‌చంద్, రాముయాదవ్, అనిల్‌కిశోర్, సయ్యద్ మోసిన్, ఉపేందర్‌రెడ్డి, అమీనుద్దిన్, మధుసూదన్‌రెడ్డి, వంశీ ముదిరాజ్, బైరు అనిల్, ఇబ్రహీం, మల్లేశ్ గౌడ్, వెంకటేశ్‌యాదవ్, శరణ్‌గిరి తదితరులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో సమస్యలపై చర్చిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

బాధితుల కుటుంబసభ్యులకు ఎల్ఓసీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

ఎల్ఓసీల అందజేత

నేరేడ్‌మెట్ : మల్కాజిగిరి నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ నుంచి ఎల్ఓసీ పత్రాలు మంజూరయ్యాయి. వినాయకనగర్ డివిజన్‌కు చెందిన పద్మకు రూ. 15,500, శ్రీనివాస్‌కు రూ.60వేలు, హిమబిందుకు రూ. 42, రత్నమాణిక్యం రూ. 32,500, మాధవన్‌కు మంజూరైన రూ. 60వేల ఎల్ఓసీ పత్రాలను శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి బాధిత కుటుంబాలకు అందజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమను ఆదుకున్న ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తులసి సురేశ్, డివిజన్ కార్యదర్శి బాలకృష్ణ గుప్త తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో చర్లపల్లి డివిజన్ సీసీఎస్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు

చర్లపల్లి/కాప్రా, నవంబర్ 2 : ఉప్పల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పనులు ముమ్మరంగా చేపడుతున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, సీసీఎస్ ప్రతినిధులు శనివారం ఏఎస్ రావునగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా కుషాయిగూడ పోచమ్మగుడి డీమార్ట్, శివసాయినగర్, వాసవి శివనగర్ ప్రధాన రహదారిలో బాక్స్ డ్రెయిన్, రోడ్డు నిర్మాణం, శ్మశానవాటిక అభివృద్ధి, విస్తా హోమ్స్‌కు తప్పుగా వచ్చిన నీటి బిల్లులకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చర్లపల్లిలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధులు ఎంపెల్లి పద్మారెడ్డి, కృష్ణ, వినోద్, అనిల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు భూములను ఆక్రమిస్తే ఉపేక్షించం..

జవహర్‌నగర్, నవంబర్ 2: సర్కారు భూముల్లో ఆక్రమణలను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించబోమని, కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కాప్రా తహసీల్దార్ సుచరిత హెచ్చరించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను శనివారం రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుచరిత మాట్లాడుతూ.. రెవెన్యూ సిబ్బందిపై దాడులు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. పేదలను మోసం చేస్తూ ప్రభుత్వ భూముల్లో అక్రమంగా లేఅవుట్‌లు చేసి అమ్ముతున్న వారిపై ప్రత్యేక నజర్ పెట్టామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్ వేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రమేశ్, వీరేంద్ర సాయి, సిబ్బంది రవి, సాయిలు పాల్గొన్నారు.

కుటుంబ సర్వే పక్కాగా నిర్వహించాలి

నాగారం మున్సిపాలిటీలో ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న కమిషనర్ భాస్కర్‌రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 2 : ఇంటింటి కుటుంబ సర్వేను పక్కాగా నిర్వహించాలని నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న సర్వేను శనివారం కమిషనర్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, అధికారులు, ఎన్యూమరేటర్లు, పాల్గొన్నారు.

సెరినిటి పాఠశాలలో 68వ స్కూల్ గేమ్స్ ప్రారంభం

కీసర, నవంబర్ 2 : క్రీడల్లో రాణించిన వారికి చక్కటి భవిష్యత్ ఉంటుందని కీసర మండల విద్యాధికారి శశిధర్ అన్నారు. కీసర మండల కేంద్రంలోని సెరినిటి పాఠశాలో 68వ స్కూల్ క్రీడలు ప్రారంభమయ్యాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అండర్-14, 17 కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలకు ఎంపికవుతారని ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎస్ జీఎస్ సెక్రటరీ కృష్ణయ్య, కీసర మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్తా, సెరినిటి పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ వరపూనార్, కీసర జోనల్ సెక్రటరీ ప్రభాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, వెంకటేశ్ యాదవ్, సెరినిటి పాఠశాల ప్రిన్సిపాల్ మధుసుదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో నిత్యావసరాలు అందజేత

ఉప్పల్, నవంబర్ 2 : నాచారంలోని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు శనివారం అనాథాశ్రమంలో నిత్యావసర వస్తు వులు అందజేశారు. పాఠశాల డైరెక్టర్ శివ్‌కుమార్ ఆదేశాల మేరకు విద్యార్థులు శ్రీఅక్షర వృద్ధాశ్రమం, క్యాప్‌బౌల్ అనాథాశ్రమంలో నిత్యావసర వస్తువులను అందజేశారు. అనంతరం స్వీట్లు అందజేసి, వారితో కలిసి ఆహ్లాదంగా గడిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కల్పన, ప్రధానోపాధ్యాయురాలు నిషాత్ అంజుమ్, హబ్సిగూడ ఇనిచార్జి సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

కేశవరం పాఠశాలలో విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం సుబ్బారావు, ఉపాధ్యాయులు

శామీర్‌పేట, నవంబరు 2 : అంతర్ జిల్లా ఖోఖో పోటీల్లో మూడుచింతపల్లి మండలం కేశవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. ఇటీవల జరిగిన 43వ అంతర్ జిల్లా జూనియర్ ఖోఖో పోటీల్లో కేశవరం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి అఖిల పాల్గని ప్రతిభ చూపింది. అఖిల పాల్గొన్న జిల్లా జట్టు మూడో స్థానంలో నిలిచింది. కాగా అదే పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగిన ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీల్లో పాల్గొని బహుమతులను సాధించారు. క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు, పీఈటీ వరలక్ష్మిని శనివారం హెచ్ఎం సుబ్బారావు, ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్‌లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు

ఉప్పల్, నవంబర్ 2 : తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో, నాచారం పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో నాచారంలోని పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. నాచారం సీఐ జి.రుద్వీర్‌కుమార్, టీఎస్ నాబ్ ఇన్‌స్పెక్టర్స్ రాంప్రసాద్, ప్రవీణ్ హాజరై మాట్లాడారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు సేఫ్టీ, సెబర్ సెక్యూరిటీ, తదితర అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ డీసీపీగా కృష్ణమోహన్

కాప్రా, నవంబర్ 2 : కాప్రా సర్కిల్ టౌన్‌ప్లానింగ్ డీసీపీగా కృష్ణమోహన్‌ను నియమించారు. ఇప్పటివరకు ఇక్కడ టౌన్‌ప్లానింగ్ ఏసీపీగా ఉన్న గిరిరాజ్ అక్టోబర్ 30న పదవీ విరమణ చేయడంతో ఖాళీ ఏర్పడింది. అయితే ఖాళీ అయిన ఏసీపీ పోస్టులో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో టౌన్‌ప్లానింగ్ (డీసీపీ-డిప్యూటీ సిటీ ప్లానర్)గా ఉన్న ఎన్. కృష్ణమోహన్‌ను కాప్రా సర్కిల్‌కు బదిలీ చేశారు. శనివారం సాయంత్రం డీసీపీ కృష్ణ మోహన్ సర్కిల్ డీసీ జగన్‌ను కలిసి జాయినింగ్ రిపోర్టు అందజేశారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు

నృత్యం చేస్తున్న చిన్నారులు

ఉప్పల్, నవంబర్ 2 : ఉప్పల్‌లోని శిల్పారామంలో శనివారం చిన్నారుల నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు అలరించాయి. విజ్ఞరాజం భజే, మూషిక వాహన, బ్రోవగలమ, మహేశ్వరీ మహాకాళి, కృష్ణ శబ్దం, రాజశ్రీ తిల్లాన, శివాష్టకం, పుష్పాంజలి, అలరింపు, జతిస్వరం, రామదాసు కీర్తన, రామ భజన, మూషిక వాహన, తదితర అంశాలపై నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో లౌక్య, తనుశ్రీ, ఆధ్య, రితిక, రుహిక, కీర్తి, శ్రీకృతి, మోక్ష, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్

కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

ఉప్పల్, నవంబర్ 2 : ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్ అన్నారు. చిలుకానగర్ డివిజన్ బాలాజీ ఎన్‌క్లేవ్ కాలనీ అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు శనివారం కార్పొరేటర్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చెత్త, రోడ్లు, సుందరీకరణ, తదితర సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరిస్తానన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బాలాజీ ఎన్‌క్లేవ్ ప్రధాన కార్యదర్శి కవిన్ కెన్నెడీ, జాయింట్ సెక్రటరీ శశికుమార్, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఏఈకి శుభాకాంక్షలు

చిలుకానగర్ డివిజన్ నూతన ఏఈగా వినీత్‌రావు బాధ్యతలు స్వీకరించారు. కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పలు సమస్యలపై ఏఈతో చర్చించారు. కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

అదృశ్యమైన అరుణ(ఫైల్)

నేరేడ్‌మెట్, నవంబర్ 2: నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువతి అదృశ్యమైంది. ఎస్సై పుల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సాయినగర్‌లో నివాసం ఉంటున్న లక్ష్మీబాయి కుమార్తె అరుణ (18) గత నెల 29న బయటికి వెళ్తున్నానని కుటుంబసభ్యులకు చెప్పి వెళ్లింది. నేటి వరకు యువతి ఆచూకీ లభించకపోవడంతో శనివారం కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఘట్‌కేసర్,నవంబర్ 2 : పోచారం పోలీస్‌స్టేషన్ పరిధి వెంకటాపురం చెరువు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు శనివారం గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ హైవే నుంచి వెంకటాపుం వెళ్తున్న పోలీస్ సిబ్బందికి చెరువు సమీపంలో ఓ వ్యక్తి పడి ఉండటాన్ని గమనించారు. అక్కడకు వెళ్లి పరిశీలించగా సుమారు 40 ఏండ్ల వయసున్న వ్యక్తి చెత్తలో మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. మృతుడు మెరూన్ షర్టు, బ్రౌన్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడని, ఇతను గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలో భిక్షాటన చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. శవాన్ని గాంధీ దవఖానకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

బీబీఏ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 2: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీబీఏ అనలెటిక్స్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మూడు, ఐదో సెమిస్టర్ రెగ్యూలర్ పరీక్షలను ఈనెల 19వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు. విద్యార్థులు గమనించాలని తెలిపారు.

కీసరగుట్టలో భక్తిశ్రద్ధలతో కార్తిక పూజలు ప్రారంభం

● తొలిరోజు పూజల్లో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

గర్భాలయంలో శివలింగానికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేస్తున్న అర్చకులు

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను సత్కరిస్తున్న ఆలయ చైర్మన్, వేదపండితులు

కీసర, నవంబర్ 2; కీసరగుట్ట దేవస్థానంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ శనివారం కార్తిక మాస పూజలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ పూజలు డిసెంబర్ 1 వరకు నిర్వహిస్తారు. ఆలయ మందిరంలో గణపతిపూజతో కార్తిక మాస పూజలను ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ ప్రారంభించారు. స్వామివారికి గర్భాలయంలో శ్రీ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, క్షీరాభిషేకం వంటి పూజలను ఘనంగా నిర్వహించారు.

ఎంపీ ఈటల రాజేందర్ పూజలు

కీసరగుట్ట దేవస్థానంలో మొదటి రోజు పూజ కార్యక్రమాలకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. కీసర పుణ్యక్షేత్రం తెలంగాణలో గొప్పగా విరాజిల్లుతుందని, భక్తులకు తగిన రీతిలో ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ వారికి సూచించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణ మందిరంలో ఎంపీని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, కార్యనిర్వహణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి శాలువలతో ఘనంగా సత్కరించి వేదపండితులతో ఆశీర్వచనం చేయించారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రంరెడ్డి, ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి, మండలాధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

మేడ్చల్, నవంబర్ 2 : విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ఆదివారం సదస్సు నిర్వహించనున్నట్లు విద్యుత్ ఏడీఈ రాజమల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని, ఈ అవకాశాన్ని మేడ్చల్ పట్టణంలోని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తమ సమస్యలను విన్నవించాలని సూచించారు.

బంధువుల ఇంటికి వెళ్లొచ్చేసరికి..

● మూడున్నర తులాల బంగారం, వెండి ఆభరణాలు మాయం

జవహర్‌నగర్, నవంబర్ 2: బంధువుల ఇంటికి వెళ్లొచ్చేసరికి ఓ ఇంట్లో బంగారం, వెండి ఆభరణాలను దుండగులు అపహరించుకుపోయారు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ సంతోషిన గర్‌కాలనీలో మొలుగూరి కృష్ణశివకుమార్ కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. శుక్రవారం కుటుంబసమేతంగా బోడుప్పల్‌లోని బంధువుల ఇంటికి వెళ్లారు. శనివారం రాత్రి ఇంటికి వచ్చి చూడగా ఇంటి ప్రధాన గేటు తాళం పగులగొట్టి కనిపించింది. వెంటనే ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలోని బంగారం, వెండి ఆభరణాలు కనిపించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్‌టీం సహాయంతో తనిఖీలు నిర్వహించారు. మూడున్నర తులాల బంగారం, వెండి ఆభరణాలు పోయినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

బాధితుడు కృష్ణశివకుమార్ ఇంట్లో వివరాలు సేకరిస్తున్న పోలీసులు

రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

బలరాంనగర్‌లో రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, నవంబర్ 2: ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. శనివారం బలరాంనగర్ కాలనీలో రూ. 5 లక్షలతో చేపట్టిన రోడ్డు, డ్రైనేజీ మరమ్మతు పనులను కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ నవీన్, సర్కిల్ ఏఈ నవీన్, నాగార్జున, రమేశ్, రాధాకృష్ణ యాదవ్, గోపాల్‌సింగ్, సూరజ్‌సింగ్, చైతన్య, సతీశ్, స్వామి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులను కలిసిన కాలనీవాసులు

ఉప్పల్, నవంబర్ 2 : బీరప్పగడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ సీఐ ఎలక్షన్‌రెడ్డి, ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఈఈ హరిలాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శివకుమార్, గౌరవ అధ్యక్షులు లక్ష్మి నారాయణ, సామల నాగరాజు, ప్రధాన కార్యదర్శి పిట్ల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తుమ్మల శ్రీను, చిలుక కిరణ్‌కుమార్, షేక్ హసనయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ఉత్తమ ప్రతిభకు క్విజ్ పోటీలు దోహదం

విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

మల్లాపూర్, నవంబర్ 2 : విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని కార్పొరేటర్ జె. ప్రభుదాస్ అన్నారు. విద్యార్థుల్లో సైన్స్ అండ్ టెక్నాలజీలో అవగాహన కల్పించేందుకు స్థానిక కేంద్రీయ విద్యాలయంలో విజ్ఞానోత్సవ్ పేరుతో క్విజ్, డిబేట్, ఉపన్యాసము, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. యూడబ్ల్యూహెచ్ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో ఆకృతి ప్రాజెక్ట్‌లో భాగంగా మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కాంపిటిషన్‌లో పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు శనివారం కార్పొరేటర్ ప్రభుదాస్ సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మేడ్చల్, నవంబర్ 2 : మేడ్చల్ పట్టణంలోని కిష్టాపూర్ ఏడీఐ హనుమాన్ ప్రాంతాలకు ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్‌లైన్ మరమ్మతు పనులు చేపట్టనున్నందున ఆదివారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్

సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులు

చర్లపల్లి, నవంబర్ 2 : దీపావళి సందర్భంగా నిర్వహించే సదర్ ఉత్సవాలు సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడతాయని, సదర్ అంటే హైదరాబాద్ వ్యవహారికమని అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. దీపావళి సందర్భంగా బోడుప్పల్, రాయదుర్గం, నాగోల్, కార్వాన్‌లలో నిర్వహించిన సదర్ ఉత్సవాలకు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి హాజరై మాట్లాడారు. ప్రతి ఏటా సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యాదవులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

డివిజన్ సమగ్రాభివృద్ధికి చర్యలు : కార్పొరేటర్

న్యూ అంబేద్కర్‌నగర్‌లోని రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, నవంబర్ 2 : డివిజన్‌లోని కాలనీల సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నానని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం డివిజన్ న్యూ అంబేద్కర్‌నగర్‌లో శనివారం కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు. సమస్యల పరిష్కారానికి నిధులు తెస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న, విఠల్‌యాదవ్, రవి, అశోక్, నర్సింగ్‌రావు, కాలనీవాసులు అంజి, షర్పుద్దీన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE CUM IX ADDL.MMJ JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : MEDCHAL
O.S. No. 249 OF 2024

Between:
Sri. AkulaRamulu S/o Late Akula Salaiah & Others ...Petitioners/Plaintiffs
AND
The Tahsildar and Others ... Respondents/Defendants

To
1. The Tahsildar, Quthbullapur Mandal Office, Medchal-MalkajgiriDistrict. Telangana State.
2. District Collector Medchal-Malkajgiri District, Telangana State
3. Sri. Mutyala Krishna Murthy S/o Mutyala Gangaram, Age